గ్రామాల్లో వైద్య సేవలు : డీఎంహెచ్‌వో అప్పయ్య

పరీక్షలు చేస్తున్న డీఎంహెచ్‌వో అప్పయ్య

తాడ్వాయి, ఆగస్టు 10 : కొడిశల పీహెచ్‌సీ పరిధిలోని పోచాపూర్‌లో ఏర్పాటు చేసిన కంటెయినర్ సబ్ సెంటర్‌ను శనివారం డీఎంహెచ్‌వో అప్పయ్య పరిశీలించి, రోగులకు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ జిల్లాలోని 4 అటవీ గ్రామాల్లో ప్రజలకు తక్షణ వైద్యం అందించాలనే ఉద్దేశంతో కంటెయినర్ సబ్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జూలై 13 నుంచి ఇప్పటి వరకు పోచాపూర్‌లో 2063 మందికి వైద్య పరీక్షలు చేయగా, 37 మంది వైరల్ ఫీవర్స్‌తో బాధపడుతున్నట్లు గుర్తించి, చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట హెల్త్ అసిస్టెంట్ సీతారాములు, ఫార్మాసిస్టు వెంకటేశ్, ఏఎన్ఎంలు ఆనురాధ, కృష్ణవేణి, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడిగా సురేశ్‌నాయక్

సురేశ్‌నాయక్‌కు నియామక పత్రం ఇస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబునాయక్

కృష్ణకాలనీ, ఆగస్టు 10: సేవాలాల్ సేనా జిల్లా అధ్యక్షుడిగా భూక్యా సురేశ్ నాయక్‌ను రెండో సారి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు నాయక్ నియమించారు. లంబాడాల హక్కుల సాధనకు చేసిన పోరాట ఫలితంగా ఆయనను నియమించి, నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేశ్‌నాయక్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాంబాబు నాయక్‌తో పాటు రాష్ట్ర నాయకత్వం, జిల్లాలోని సేవాలాల్ సేన అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా మహిళా అధ్యక్షురాలు ధరావత్ శారదాబాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ వాలు నాయక్ పాల్గొన్నారు. అలాగే సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడిగా సంతోష్ నాయక్‌ను సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబునాయక్ నియమించారు.

ఆలయాల్లో ఐజీ తరుణ్‌జోషి ప్రత్యేక పూజలు

మంగపేట: పూజలు చేస్తున్న ఐజీ

వెంకటాపూర్/మంగపేట, ఆగస్టు 10 : మండలంలోని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనర్సింహస్వామి ఆలయాన్ని శనివారం మల్టీ జోన్ ఐజీ తరుణ్ జోషి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ముందుగా ఆలయ సిబ్బంది వారిని మర్యాద పూర్వక స్వాగతం పలికారు. అనంతరం వారిపేర అర్చనలు చేసి, ఆశీర్వచనంతో పాటు, స్వామి వారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలను అందజేశారు. అలాగే వెంకటాపూర్ మండలంలోని రామప్ప ఆలయాన్ని తరుణ్‌జోషి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు శాలువాతో సన్మానించి, తీర్థ ప్రస్థాదాలు అందజేశారు. రామప్ప ఆలయ చరిత్రను తెలుసుకున్నారు. రామప్ప చెరువును సందర్శించారు. సీఐ శంకర్, ఎస్సై సతీశ్, ఏఎస్సై సాంబారావు, పోలీస్, టూరిజం, దేవాదాయ, పురావస్తు శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవయవ దానం చేసి.. పది మందిని బతికించండి

కృష్ణకాలనీ, ఆగస్టు 10 : అవయవ దానం చేసి.. పది మంది ప్రాణాలను కాపాడాలని కంటి అవయవదాన జాక్ రాష్ట్ర అధ్యక్షుడు మల్లారెడ్డి అన్నారు. శనివారం జాయింట్ ఆర్గనైజేషన్ ఫర్ ఐ, ఆర్గాన్ డొనేషన్ ప్రమోటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని తేజస్విని గాంధీ జూనియర్ కళాశాల నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అవయవ దాన అంగీకార పత్రాన్ని అందజేసే, అవయవ దానం చేసిన అయితా రిష్‌రెడ్డి తల్లి, సోదరిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. నాయకులు ఈరగంజి ఈశ్వరలింగం, కామిడి సతీశ్‌రెడ్డి, జిల్లా ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్‌రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రాజ్‌కుమార్, గాంధీ కళాశాల ప్రిన్సిపల్ బిల్లా రాజిరెడ్డి, జన విజ్ఞాన వేదిక కార్యదర్శి సాంబయ్య, జేఏసీ కన్వీనర్ చంద్రమౌళి, కొలుగూరి సంజీవరావు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318996

FOR SALE

★Shop in Auto Nagar 45 Lakhs (Rs. 9000/- Getting Rent), House in Kasibugga 45 Lakhs (Rs. 6,200/- Getting Rent). Cont: 9492199961.
NTW-314865

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

CHANGE OF NAME
I, CHALLA KRISHNA S/o SAMBAIAH, I Desirous to Change my name From CHALLA KRISHNA S/o SAMBAIAH to CHALLA KRISHNA REDDY S/o SAMBA REDDY Occ: School Assistant, Emp. ID: 2142676 and R/o H.No 3-1-242/5/B, Kakathiya Colony, Near Alankar Junction, Hanamkonda-506 001. T.S., India and Solemnly declare.

WANTED
jobs Apply Now!
★Wanted Asst. Doctor, Accountant, Pharmacist, Financial Counselor (With Hosp. Exp.), Nursing Staff (GNM, B.Sc Nur.) & Typist. Walk-in-interview
Cell: 7337313271, 9949499959.
NTW-14430

ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు
★మహబూబాబాద్, డోర్నకల్ రైల్వేస్టేషన్స్‌లలో ఎంక్వయిరీ ఆపరేటర్‌గా పని చేయడానికి 12th పాస్ అయిన వాళ్ళు ఔట్ సోర్సింగ్ పద్ధతిలో కావలెను. సంప్ర: సెల్: 7672032797.
NTK-325378

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

మహదేవపూర్ : రోడ్డుపై నిలిచిన నీటిలోంచి నడిచి వెళ్తున్న ప్రజలు

వాజేడు : అస్తవ్యస్తంగా ఉన్న గుమ్మడిదొడ్డి గ్రామ రోడ్డు

ఏటూరునాగారం : సబ్ ట్రెజరీ కార్యాలయానికి వెళ్లే దారిలో నిలిచిన నీళ్లు

బురద దారులు.. గుంతల రోడ్లు

- ప్రమాదకరంగా రహదారులు
- అవస్థలు పడుతున్న ప్రజలు
- కనీసం పట్టించుకోని పాలకులు

వాజేడు : మైసమ్మ గుడి సమీపంలో ప్రమాదకరంగా ప్రధాన రహదారి

వాజేడు: జగన్నాథపురంలో దెబ్బతిన్న రోడ్డు

ఏటూరునాగారం/ వాజేడు/ వెంకటాపూర్/ మహదేవపూర్, ఆగస్టు 10 : ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు అస్తవ్యస్తంగా మారాయి. మట్టి రోడ్లు బురదమయంగా మారడంతో నడవలేని పరిస్థితి ఏర్పడింది. వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రజల అవస్థలను కనీసం పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు. ఏటూరునాగారం మండలం కొండ్రేడు వాగు అప్రోచ్ రోడ్డు మరమ్మత్తుల్లో భాగంగా మొరం పోయడంతో బురదగా మారింది. గిరిజన సంక్షేమశాఖ ఇంజినీరింగ్ విభాగం ద్వారా రూ. 6లక్షలు కేటాయించింది. ప్రస్తుతం ఈ రోడ్డు అధ్వాన్నంగా మారడంతో గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. మండలకేంద్రంలోని సబ్ ట్రెజరీ కార్యాలయం, జీసీసీ డివిజన్, బ్రాంచి కార్యాలయాలకు వెళ్లాలంటే బురద కష్టాలు తప్పడం లేదు. సబ్ ట్రెజరీ కార్యాలయానికి ప్రధాన రహదారి నుంచి రోడ్డు లేకపోవడంతో తహసీల్దార్ కార్యాలయం ఆవరణ నుంచి వెళ్లాల్సిందే. ఇక ఈ కార్యాలయం ముందున్న దారిలోకి వర్షం నీటి కాలువ ద్వారా చేరుకుని నిలుస్తున్నాయి. దీంతో ఈ కార్యాలయానికి వెళ్లాల్సిన ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా జీసీసీ కార్యాలయ భవనం ఉరవడంతో బ్రాంచి మేనేజర్ గదిలో నీళ్లు నిలుస్తున్నాయి. మహదేవపూర్ మండలం మందరగిరి వేంకటేశ్వరస్వామి ఆలయ రహదారిపై నీరు నిలువడంతో భక్తులు, ప్రజలు అవస్థలు పడుతున్నారు. సమస్యను అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం మడుగును తలపిస్తున్నది. ఆవరణలో పిచ్చి మొక్కలు పెరిగి పరిసరాలు అధ్వానంగా మారాయి. వెంకటాపూర్ మండలం పాలంపేట – నర్సాపూర్ గ్రామాల మధ్యలోని రోడ్డు ప్రమాదకరంగా మారింది. రామప్ప చెరువు నుండి గణపురం చెరువుకు నీల్లు వెల్లే కాలువ వద్ద సుమారు 50 మీటర్ల మేర రోడ్డు కోతకు గురైంది. రామప్ప చెరువు దేవాదుల లిఫ్ట్ ప్రాంతంలో కిలోమీటరు మేర రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నది. 5.5 కిలోమీటర్ల దూరం ఉన్న రోడ్డు దాదాపు 4 కిలోమీటర్ల వరకు దెబ్బతిని గుంతలమయంగా మారింది. రామప్ప ఆలయానికి రావడానికి గూగుల్ మ్యాప్ సైతం ఇదే దారి చూపిస్తున్నదని కొత్తగా వచ్చే పర్యాటలకు చెప్తున్నారు. వారసత్వ కట్టడానికి వచ్చే దారి ఇలాగేనా ఉండేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. వాజేడు మండలం జగన్నాథపురం గ్రామం నుంచి మండలకేంద్రానికి వచ్చే పంచాయతీరాజ్ రహదారి దెబ్బతిని ప్రమాదకరంగా తయారైంది. వాజేడు మండలంలోని ఎడ్జర్లపల్లి గ్రామం నుంచి గుమ్మడిదొడ్డి వరకు ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. గుమ్మడిదొడ్డి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై రెండు బ్రిడ్జిలు నిర్మించగా, ఆపై తారు వేయకపోవడంతో ఇటీవల వచ్చిన గోదావరి వరదకు బురదమయంగా మారింది. దీంతో మండలకేంద్రానికి వచ్చిపోయే వాహనదారులు నరకయాతన పడుతున్నారు. నిత్యం ఈదారి గుండానే ఉద్యోగులు, మండల వాసులు ప్రయాణిస్తుంటారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి దెబ్బతిన్న, బురదమయమైన రోడ్లకు మరమ్మతులు చేయాలని ఆయా మండలాల ప్రజలు వేడుకుంటున్నారు.

ఏటూరునాగారం : జీసీసీ కార్యాలయం ఎదుట బురద గుంట

వెంకటాపూర్: పాలంపేట – నర్సాపూర్ మధ్య కెనాల్ ప్రాంతంలో కోతకు గురైన రోడ్డు

ముత్తయ్యను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

బీఆర్ఎస్ నాయకుడికి పుట్ట మధు పరామర్శ

కాటారం, ఆగస్టు 10 : మండలంలోని ధర్మసాగర్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తోట ముత్తయ్య తల్లి బాణక్క ఇటీవల మృతి చెందగా కుటుంబ సభ్యులను శనివారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. ముందుగా బాణక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట పార్టీ రాష్ట్ర యువ నాయకుడు జక్కు రాకేశ్, మండల ఇన్‌చార్జి జోడు శ్రీనివాస్, నాయకులు మందల లక్ష్మారెడ్డి, నరివెద్ది శ్రీనివాస్, తైనేని సతీశ్, బాసాని రవి, తోట శ్రీనివాస్, చిట్యాల సమ్మయ్య, దుర్గారావు, రాజబాబు, రవి, రాజు, మధుకర్ ఉన్నారు.

జర్నలిస్టు మృతికి సంతాపం

కృష్ణకాలనీ, ఆగస్టు 10 : జర్నలిస్టు యుగేందర్‌రెడ్డి, ఆయన కూతురు ఆధ్యరెడ్డి మృతికి జిల్లా జర్నలిస్టులు సంతాపం వ్యక్తం చేశారు. శనివారం భూపాలపల్లి కాకతీయ ప్రెస్‌క్లబ్‌లో వారు రెండు నిమిషాలు మౌనం పాటించి జర్నలిస్టు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీఎస్‌జేయూ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శి జల్లి రమేశ్, ఐజేయూ జాతీయ కౌన్సిల్ మెంబర్ సామల శ్రీనివాస్, జర్నలిస్టులు బండారి రాజు, దొమ్మటి రవి, బండ మోహన్, గుర్రం సంపత్‌గౌడ్, జలిగపు రాజు, కనుకుల దేవేందర్, తాళ్లపల్లి సమ్మయ్యగౌడ్, వడ్లూరి సతీశ్, రాపర్తి పవన్ పాల్గొన్నారు.

ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలి

సింగరేణి సీఎండీ బలరాం నాయక్

వీసీలో పాల్గొన్న ఏరియా జీఎం హబీబ్ హుస్సేన్

కృష్ణకాలనీ, ఆగస్టు 10 : సింగరేణిలో ప్రమాదాలు జరుగకుండా, కార్మికులు పనిచేసే స్థలాల్లో తగిన చర్యలు తీసుకోవాలని సీఎండీ బలరాం నాయక్ సింగరేణి అధికారులను ఆదేశించారు. జీఎంలు, ఏజెంట్లు, గని మేనేజర్లు, సేఫ్టీ ఆఫీసర్లు,సేఫ్టీ కమిటీ మెంబర్స్, మైండ్స్ కమిటీ మెంబర్స్, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లతో ఆయన శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ సింగరేణిలో ప్రమాదాలు జరుగకుండా, పని స్థలాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం సేఫ్టీ, మైన్స్ కమిటీల సభ్యుల నుంచి పలు సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్లు ఎన్‌వీ కే శ్రీనివాస్, డీ సత్యనారాయణరావు, జీ వెంకటేశ్వర్‌రెడ్డి, భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్ హుస్సేన్, ఓ సీ–2 ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటరామిరెడ్డి, ఏరియా సేఫ్టీ అధికారి జీఎల్ ప్రసాద్, డీవైపీఎం క్రాంతికుమార్ పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో ర్యాలీ

ఏటూరునాగారం, ఆగస్టు 10 : బంగ్లాదేశ్‌లో అసువులు బాసిన హిందువులకు నివాళులర్పిస్తూ చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం రాత్రి బస్టాండ్ నుండి బొడ్రాయి వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. హిందువులపై జరుగుతున్న దాడులపై అన్ని దేశాలు స్పందించాలని డిమాండ్ చేశారు. యువజన సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, గ్రామస్తులు అర్జున్‌సింగ్, రమేశ్, రాజేశ్, ప్రవీణ్, శ్రీనివాస్, రామకృష్ణ, అర్చకులు రాధాకృష్ణశర్మ, సూర్యనారాయణశర్మ పాల్గొన్నారు.

ఇసుక క్వారీకి నిలిచిన ఆన్‌లైన్ బుకింగ్

ప్రధాన రహదారిపై ట్రాఫిక్ జామ్‌కు చెక్

మంగపేట, ఆగస్టు 10 : ములుగు జిల్లా మంగపేట మండలంలోని చుంచుపల్లి ఇసుక క్వారీకి ఆన్‌లైన్ బుకింగ్‌ను టీజీఎస్ఎండీసీ అధికారులు నిలిపివేశారు. రోడ్డుపైనే లారీలు నిలిపి ఇసుక లోడింగ్ చేస్తున్న వైనంపై ఈ నెల 8న 'రోడ్డుపైనే ఇసుక లోడింగ్' శీర్షికన 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. దీంతో లారీల పార్కింగ్ లేక ప్రధాన రహదారి ఖాళీగా కనిపించింది. రోడ్లపై ఇసుక లారీలు ఇష్టారాజ్యంగా పార్కింగ్ చేస్తుండడంతో కొద్ది రోజులుగా తరచూ ట్రాఫిక్ జామ్ అయి వాహనదారులు, ఆర్టీసీ ప్రయాణికులు, రైతులు, ప్రజలు, కాలేజీ, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, అంబులెన్సు సర్వీస్‌లు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయంపై ఇటీవల వరుసగా పలు కథనాలు ప్రచురితమయ్యాయి. ఎట్టకేలకు ఎస్ఎండీసీ అధికారులు స్పందించి బుకింగ్ నిలిపివేయడంతో పాటు నిర్వాహకులకు నోటీసులు సైతం జారీచేసినట్లు తెలిసింది. ప్రధాన రహదారిపై ట్రాఫిక్ సమస్య తొలగిపోయేలా చొరవ తీసుకున్న 'నమస్తే తెలంగాణ'కు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి

కృష్ణకాలనీ/ రేగొండ, ఆగస్టు 10 : స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రతి భారతీయుడు ఘనంగా జరుపుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాగపూరి రాజామౌళిగౌడ్, జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిషిధర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్, భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు సామల మధుసూదన్‌రెడ్డి అన్నారు. హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమంలో భాగంగా శనివారం రేగొండ మండలకేంద్రం, సుభాష్ కాలనీలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా గాంధీ విగ్రహాలకు పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మేటి రామ్‌రెడ్డి, కోరె సుధాకర్, తోట ఓదెలు, రాజేందర్, సునీల్, విజేందర్, రాజ్‌కుమార్, లింగంపేల్లి ప్రసాద్‌రావు, పోలుసాని తిరుపతిరావు, గన్‌రెడ్డి లింగారెడ్డి, బుచ్చిరెడ్డి, రాజు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణులకు చేయూత

కాటారం, ఆగస్టు 10 : కాటారం నాయీ బ్రాహ్మణ సంఘ సభ్యులకు స్వయంకృషి స్వచ్ఛంద సేవా సంస్థ శనివారం చేయూతనందించింది. తపాలా శాఖ ద్వారా 20 మందికి వ్యక్తిగత ప్రమాద బీమా చేయించి పత్రాలను అందించారు. స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు కొట్టె సతీశ్, సందీప్, అఖిల్, మహదేవ్, రవి, రమేశ్, బీపీఎంలు జానీ, మెహతాబ్, అంజలి, స్వప్న, హరీశ్, మధు పాల్గొన్నారు.

చెట్లకు రేడియం స్టిక్కర్ల ఏర్పాటు

గోవిందరావుపేట, ఆగస్టు 10 : మండలంలోని పస్రా–తాడ్వాయి జాతీయ రహదారికి ఇరువైపులా చెట్లకు శనివారం ఎస్సై ఏ కమలాకర్ సిబ్బందితో కలిసి రేడియం స్టిక్కర్లను అంటించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా రాత్రి సమయాల్లో వెళ్లే వాహనదారులకు కనిపించేలా స్టిక్కర్లను అంటించినట్లు తెలిపారు.

గుడుంబా విక్రయదారుల అరెస్టు

వాజేడు, ఆగస్టు10 : గుడుంబా విక్రయిస్తున్న ఐదుగురిని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసినట్లు ఎస్సై హరీశ్ శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు.. మండలకేంద్రంలో గుడుం బా విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు ఇండ్లపై దాడులు నిర్వ హించగా, పోలీసులను చూసి చెన్నం నర్సయ్య, కుర్సం పద్మ, కే సీత, కే మణెమ్మ, ఎం తులసీ పారిపోతుండగా పట్టుకున్నామని, వారి నుం చి 55 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. గుడుంబా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

గణపురం, ఆగస్టు 10 : ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలకు అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని, అభ్యర్థులు మండలకేంద్రంలోని శాంతినికేతన్ ఉన్నత పాఠశాల (ఏఐ అధ్యయన కేంద్రం)లో దరఖాస్తు చేసుకోవాలని హెచ్ఎం, ఏఐ కోఆర్డినేటర్ రవి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ చదువుమధ్యలో మానేసిన విద్యార్థులకు మంచి అవకాశమని, ఒకే సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేయవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోఆర్డినేటర్ సూచించారు. వివరాలకు 9949568522 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

యువతి మృతికి కారణమైన ముగ్గురిపై కేసు

మహాముత్తారం, ఆగస్టు 10 : అత్తింటి వేధింపులు తాళలేక ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటనలో ముగ్గురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మండలంలోని నల్లకుంట మీనాజీపేటకు చెందిన యమునను ఐదేళ్ల క్రితం మూడెత్తుల సమ్మయ్య ప్రేమ వివాహం చేసుకున్నాడు. అప్పటి నుంచి ఇంట్లో గొడవలు జరుగుతుండగా శుక్రవారం ఆమె పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ఇందుకు కారకులైన భర్త సమ్మయ్య, అత్త పద్మ, మరిది కల్యాణ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

ట్రాక్టర్ ఢీకొని వృద్ధురాలి మృతి

చిట్యాల, ఆగస్టు 10 : చెట్టు కింద కూర్చున్న వృద్ధురాలిని ట్రాక్టర్ ఢీ కొట్టడంతో మృతి చెందింది. పోలీసులు, గ్రామస్తుల కథనం ప్రకారం.. మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన నేరెళ్ల ఓదెమ్మ (65) ఇంటి పక్కన నేరేళ్ల పెద్ద రాజయ్య ఇంటి ముందు వేప చెట్టు కింద బోయిని రాజయ్యతో కలిసి శనివారం ఉదయం మాట్లాడుతున్నది. ఈ క్రమంలో అదే గ్రామంలోని పర్లపల్లి దిలీప్‌నకు చెందిన ట్రాక్టర్‌ను గిన్నారపు లక్కీ అతివేగంతో అజాగ్రత్తగా నడపడంతో ఇద్దరు వృద్ధులపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఓదెమ్మ, బోయిని రాజయ్యకు గాయాలు కావడంతో చిట్యాల సివిల్ దవాఖానకు తరలించారు. తీవ్ర గాయాలైన ఓదెమ్మను వైద్యుల సూచన మేరకు వరంగల్ ఎంజీఎం దవాఖానాకు తరలించగా అక్కడ చిత్సపొందుతూ మధ్యాహ్నం మృతిచెందింది. లక్కీపై చర్యలు తీసుకోవాలని మృతురాలి భర్త రాజ పోశయ్య పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపారు.

విద్యుదాఘాతంతో ఒకరు..

మల్హార్, ఆగస్టు 10 : మండలంలోని కొయ్యూరు గ్రామానికి చెందిన చెలిమెల వెంకటేశ్ (34) విద్యుదాఘాతంతో మృతి చెందినట్లు ఎస్సై నరేశ్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. శుక్రవారం రాత్రి వెంకటేశ్ ఇంట్లో కరెంట్ స్విచ్ వేస్తుండగా ప్రమాదవశాత్తు షాక్‌కు గురై మృతిచెందాడన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

చేపల వేటకు వెళ్లి బాలుడు..

మల్హార్, ఆగస్టు 10 : చేపల వేటకు వెళ్లి బాలుడు మృతి చెందిన ఘటన శనివారం మండలంలోని మల్లంపల్లి గ్రామ సమీప బండ్లమడుగు వాగులో శనివారం జరిగింది. ఎస్సై నరేశ్ కథనం ప్రకారం.. భూపాలపల్లి పట్టణం సీఆర్ నగర్ కాలనీకి చెందిన మల్యాల భాగ్య–రాజేశం కుమారుడు మల్యాల దేవేందర్ (15)తో పాటు కాలనీలోని మరో ఐదుగురు కలిసి చేపల వేటకు బండ్లమడుగు వాగుకు వచ్చారు. ఈ క్రమంలో దేవేందర్ నీటిలో పడి మునిగిపోయాడు. మృతుడి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ట్రాక్టర్ కింద పడి డ్రైవర్..

తాడ్వాయి, ఆగస్టు10 : పొలంలో దుమ్ము చేస్తున్న ట్రాక్టర్ కిందపడి డ్రైవర్ గొండి కృష్ణారావు(40) మృతిచెందాడు. ఈ ఘటన మండలంలోని కొత్తూరులో శనివారం సాయంత్రం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. కన్నెపల్లి గ్రామానికి చెందిన కృష్ణారావు కొత్తూరుకు చెందిన ట్రాక్టర్‌పై డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. శనివారం మేడారం సమీపంలోని జంపన్నవాగు పరిసర ప్రాంతాల్లో ట్రాక్టర్‌తో పొలంలో దమ్ము చేసేందుకు వచ్చాడు. ఈ క్రమంలో ట్రాక్టర్ అదుపు తప్పి ఒక మడిలో నుంచి మరో మడిలోకి దూసుకెళ్లడంతో డ్రైవర్ ట్రాక్టర్ కింద పడిపోయాడు. దమ్ము చక్రాలు కృష్ణారావు కడుపు, కాళ్ల పైనుంచి వెళ్లడంతో తీవ్ర గాయాల పాలై అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ఆస్తి కోసం బంధువుల దాడి

- చికిత్స పొందుతూ ఒకరు మృతి
- ముగ్గురిపై హత్య కేసు నమోదు

ఏటూరునాగారం, ఆగస్టు 10 : ఆస్తి కోసం అన్న, ఆయన కూతురు, మరో మహిళ ఓ వ్యక్తిపై కర్రలతో దాడి చేయగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. సీఐ శ్రీనివాస్ కథనం ప్రకారం.. మండల కేంద్రంలోని శివాలయం సమీపంలోని గావిడి రాములు (65) భార్య పదేళ్ల క్రితం చనిపోయింది. ఇంట్లో ఒక్కడే ఉంటున్న రాములు కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. రోజూ తాగి వచ్చి పక్కనే నివాసముంటున్న అతని అన్న చెన్నయ్య, కుమార్తె సారక్క, మరో మహిళ సరితను దుర్భాషలాడుతున్నాడు. రాములు ఆస్తిని కాజేసేందుకు ఇదే అదనుగా భావించిన ముగ్గురు ఈ నెల 6న నిందితులు ముగ్గురు కండ్లలో కారం చల్లి కర్రలతో దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. అతడిని 7న ఇంటి పక్కనే ఉన్న ఏరుకుంట్ల వెంకటనర్సయ్య ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స అందించి మరో అన్న నాగయ్య కూమార్తె సోమలక్ష్మి ఇంటి వద్ద వదిలేశాడు. కాగా, 9న ఉదయ